729

...దియాని అనుకుంటూనే వున్నాను.

"... చూద్దూగాని రా." వరండామెట్లు ఎక్క ...కని వెళ్తున్నట్లు పిల్చికెళ్ళింది మీనాక్షమ్మ. వరలక్ష్మి ...హలంగా అనుసరించింది. అట్టే ఆడంబరంగా పెళ్ళి జరిపించే సూచనలేవీ లేకున్నా, ఇంటినిండా ముగ్గులూ, గడపలకు పసుపుకుంకాలూ, పచ్చని మామిడాకు తోరణాలతో పెళ్ళికళ తాండవిస్తున్నట్లుగానే తోచింది వరలక్ష్మికి. లోపల గదిలో ఐదారుమంది ముత్తైదువులమధ్య తలవంచుకుని ...చ్చునివుంది కొత్త పెళ్ళికూతురు.

"చూడు! బాగా చూడు! పిల్ల ఎలా వుంది?" ఓ విధమైన ...ంది మీనాక్షమ్మ కంఠస్వరంలో.

... చూచింది. తెలుగు భాష రానందువల్ల, ...న్నదీ అర్థం గాక, జవాబివ్వటం ... కూర్చునివున్న, కుందనపుబొమ్మలాటి ...లి ముంచుకువచ్చింది వరలక్ష్మికి. కొద్దిగా తిరిగి తల వంచుకుందామ్మాయి.

మీనాక్షమ్మ తిరిగి రెట్టించింది.

... వుంది పిన్నీ!" అంది వరలక్ష్మి నవ్వుతూ.

"అలా... కొడుక్కు మాత్రం ఏం తక్కువే వరం? అంత భ... కాకుంటే కాస్త అమాయకత్వం! ఈ ...కాళింది తన ...

...గుక త్రిప్పుక...

కాలపు మోసాలూ! కుట్రలూ తెలియవు! అంతేగా!" మీనాక్షమ్మ వాక్ప్రవాహం సాగుతూండగానే, వరలక్ష్మికి సత్యం ఆకారం గుర్తొచ్చింది. ఎంత కన్నతల్లిఅయినా, మీనాక్షమ్మ ఎంతటి ఆత్మవంచనకు పాల్పడుతోందా అనిపించింది.

పై పెదవి కొరుక్కు-తిన్నట్లు, పొడుచుకు వచ్చిన రెండు పళ్ళతో, నంగి మాటలతో, పుట్టెడు చెముడుతో, సూదుల్లా నిక్క బొడుచుకున్నట్లుండే జుట్టుతో, తనేం మాట్లాడుతున్నాడో, తనకేం కావాలో, తనకోసం వేళకు ఏ యే పనులు చేసుకోవాలో కూడా తెలియని పిచ్చి సత్యం.... మీనాక్షమ్మ దృష్టిలో అందగాడూ, కేవలం కాస్తంత అమాయకుడూనా!

"....అందుకే, పిలిచి పిల్లనివ్వమని కోరితే, మూతి తిప్పుకున్న వాళ్ళ మొహాలు మాడిపోయేలా, ధర ఓ వంద ఎక్కువయినా ఫర్వాలేదని బంగారు బొమ్మలాటి పిల్లను తీసుకురమ్మన్నాను మా 'మధ్యవర్తి' పాలఘాటు, చిదంబరం గాలించి గాలించి.... ఎనిమిది వందలు. .. పోయింది లెమ్మని పట్టుకువచ్చాం. ఏమంటావ్?" మీనాక్షమ్మ గర... చూచింది. వరలక్ష్మి తల వంచుకుంది.

అంత తీవ్రంగా! హెచ్చుస్థాయిలో ఆవిడ మాట్లాడుతున్నదేవి... అర్థంగాక, చేష్టలను బట్టి, అది తనను గురించేమోనన్న అనువ... భయంతో, తన చక్రాల్లాటి కళ్ళు మరింత పెద్దవిగా చేసి చ... అమ్మాయి. వరలక్ష్మికెందుకో గుండెలో చెయ్యిపెట్టి కెలికినట్లు... తనూ ఆ గడ్డమీదే పుట్టింది! తనూ ఒకనాడు ఇలాగే తేబడింది. ... బెదురుగా కూర్చుంది. తనవా రెవరూ, కనీసం తన భాష తెలిసినవా... లేరని బేజారెత్తిపోయింది! చుట్టూరా కూర్చొనివున్న ముత్తైదువ... ఏమిటో అడుగుతున్నారా పిల్లని. "అక్క చెల్లెళ్లెందరు? అమ్మా, నాన్న వున్నారా?" అంటూ. ఆ అడిగేతీరులో సమాధానం ఆశించటంకంటే

729

"నీకు మా భాష రాదుసుమా? మేం నిన్ను తిట్టినా నువ్వర్థం సుకోలేవు!" అన్న హేళన మాత్రమే నిండివున్నట్లనిపించింది రలక్ష్మికి. కసాయివారి మధ్యవున్న పశువులా తలవంచుకుందా మ్మాయి. "అన్నట్లు మీదేశమేగా ఆ పిల్లదీనూ! మీ భాషలో కాస్త ట్లాడుతుండువరలక్ష్మి! బొత్తిగా భాష, మనుషులూ కొత్త కావటంతో ల్ల బెదిరిపోతోందో ఏమిటో? అందుకే నీకు కబురంపాను ముత్తైదువుగా. రో గంటలో పురోహితుడొస్తాడు. ఏదో "తూ....తూ" అనిపిస్తాము. వెళ్ళనా?" మీనాక్షమ్మ వెళ్ళిపోయింది.

"నీ పేరేమిటి?" వరలక్ష్మి మృదువుగా అడిగింది అరవంలో, ఆ అమ్మాయి పక్కన కూర్చుంటూ స్నేహపూర్వకంగా నవ్వుతూ.

నమ్మనట్లు వరలక్ష్మి వేపు క్షణకాలం చూచింది.

"మీకు మా భాష వచ్చా?" అంది అరవంలో ఆశ్చర్యంగా. వరలక్ష్మి నవ్వింది.... "రావటమేమిటి? నేను పుట్టింది పాల్‌ఘాట్‌లో ....నువ్వు చిదంబరంలో....నేను నీలాగే ఈ దేశం వచ్చాను....కొనుక్కు వచ్చారు!" మృదువుగా ఆ అమ్మాయి చెయ్యి, తన చేతిలోకి తీసుకుంది వరలక్ష్మి! ఆ స్పర్శలో పుట్టిన గడ్డ తాలూకు అభిమానం నిండివుంది. ఒకే పరిస్థితుల్లో కలుసుకున్న ఆప్తమిత్రులిద్దరిలో కలిగే ఆనందానుభూతి వుంది. నట్టనడి సముద్రములో మునిగిపోతున్న వ్యక్తికి, హఠాత్తుగా ఓ నావ ప్రత్యక్షమై, రక్షించినప్పుడు కలిగేంతటి, భావాతీతమైన హాయి ఏదో అనుభవానికి వచ్చింది ఆ అమ్మాయికి.

"ఇంతకూ నీపేరు చెప్పావుకావు." వరలక్ష్మి అడిగింది తిరిగి.

"మరకతం"

"చాలా బావుంది!"

ఆ అమ్మాయి కళ్ళలో వెన్నెలలాటి వెలుగు....

"ఏ పేరో ఏమిటో అరవమేళం! మీ ఇద్దరూ మాట్లాడుకోండి మాకేం అర్థమవుతుందా ఏమన్నా నా!" అంటూ లేచారు ముత్తైదువలు. ఆ పిల్లని ఆట పట్టించటానికి తమకు అవకాశం చిక్కదన్న అక్క నిండివుంది వారి మాటల్లో. మరకతం అయోమయంగా చూచింది వారివే

"ఇదిగో వరలక్ష్మి! మాట్లాడితే మాట్లాడావుగానీ, నిన్ను మించి దాన్ని చెయ్యబోకు నీ శిష్యురాలిని. నీ మొగుడుకంటె చాదస్తుడు పాపం పిచ్చి సత్యం!" అంది చివరగా వెళ్తున్న మాణిక్యాంబ.

వరలక్ష్మికి, మనిషి రూపాలలో వున్న విషపు పురుగుల్లా కనిపి చారు వాళ్ళు క్షణంలో.

"ఏమంటున్నారు వాళ్ళంతా అక్కా? నాకు ఒక్క ముక్క అర్థ కావటంలేదు! నిన్న రాత్రి ఇక్కడికి తెచ్చారు నన్ను. మన దేశం వది మూడు రోజులైంది! రైల్లో, బస్సులో, బండిలో ప్రయాణం చేశాను ఊళ్ళ పేరేమిటో కూడా తెలియటం లేదు. ఎవరెవరో వస్తున్నారు ... ఏమేమిటో అడుగుతున్నారు. గొడ్డును చూచినట్లు చూస్తున్నారు! ఇందాక నీతో మాట్లాడినావిడ....నాక్కాబోయే అత్తగారన్నది మాత్రం నా కర్థ మయింది అంతే!" ఒక్కసారిగా అవరోధం తొలగిన జలప్రవాహంలా మారింది మరకతం!

వరలక్ష్మి పేలవంగా నవ్వింది. "వాళ్లు మాట్లాడే మాటలు నేను అర్థం చేసుకోవటానికి ప్రయత్నించను. ఇక ముందు ముందు నీకు తెలుగు బాగా వస్తుందిలే.... అప్పుడు అర్థమౌతాయి....ఇంతకూ నీకా బోయే భర్తను చూశావా?"

"ఊహుఁ!"

వరలక్ష్మి గుండె గతుక్కుమంది! అవును సరిగ్గా....తనలానే ఆ భర్త ఎవరో....ఎలా వుంటాడో....ఎలాటివాడో మరకతానికి తెలిఁ

ఈ బంగారు బొమ్మ మనసులో ఎన్ని రంగుల కలలున్నాయో? అవి కాస్సేపటిలో, శాశ్వతంగా బూడిద కాబోతున్నాయని, ఎలా తెలియ జెప్పటం?

"నువ్వు చూశావా అక్కా? ఎలావుంటారు? మా అమ్మ వచ్చి చూస్తానంది! ఆ మధ్యవర్తి ససేమిరా అన్నాడు. నా కొక్కర్తెకే వంద రూపాయలు అవుతాయట ఛార్జీలకు. అంచేత వెంట మరెవ్వరూ రావటానికి వీలులేదన్నాడు! కొంపదీసి ప్రయాణం మధ్యలో ఆ ముసలిపీనుగే, నన్ను పెళ్ళాడతానంటాడేమోనని భయపడ్డాను కూడా. మా అమ్మయితే ఎంతగా ఏడ్చిందో! 'పిల్లని అమ్ముకోవలసి వచ్చింది దరిద్రంవల్ల. కనీసం పెళ్ళయినా చూడలేక పోతున్నాను! అల్లుడు ఎలాటివాడో, ఎన్నేళ్ళవాడో, ఎన్నో పెళ్ళివాడో కూడా తెలియదు! ఈ మధ్యవర్తి మొదటి పెళ్ళే అంటున్నాడు, నమ్మటం ఎలా?' అంటూ ఇంతకూ ఆయనెలా వుంటా రక్కా! నవవధువు కుండే సహజమైన కుతూహలమూ, ఆతురతా, బాల్యం పూర్తిగా వదలని చాపల్యం, తన బాష తెలిసిన ఒక ప్రాణి దొరికిందన్న ఆనందమూ, మరకతం మాటలలో ప్రతిధ్వనిస్తున్నాయి.

మనస్సు రాయి చేసుకోమని మృదువుగా చెబుదామని పెదవి విప్ప బోయింది వరలక్ష్మి. మీనాక్షమ్మ దూసుకు వచ్చింది గదిలోకి.

"అరె! అప్పుడే స్నేహితు లయిపోయారూ! నే ననుకున్నాలే. [illegible] పదండి. పురోహితు డొచ్చాడు. ఆ మేళం 'రికార్డు' పెడుతున్నారు [illegible]ాయి. ఆ పిల్లకాస్త ఎలా మసలుకోవాలన్నది, మీ భాషలో చెప్పు. [illegible]ద మేం కూర్చుని, ఒకరి కొకరం భాషరాక అవస్థ పడాలి [illegible]!"

"రా మరకతం!" అంది వరలక్ష్మి లేస్తూ.

చటుక్కున వెనుదిరిగింది మీనాక్షమ్మ. "ఆపాడు పేరు పద్దుల మహాలక్ష్మి అందామనుకున్నాం, మే మంతా! దానితో ఆ మాటే చెప్పు!"

వరలక్ష్మి వెన్నుమీద ఎవరో చరిచి నట్లయింది! మరకతం.... మహాలక్ష్మి! ఒకప్పుడు వళ్ళి.... ఇప్పుడు వరలక్ష్మి! వద్దు వద్దు తనలాటి జీవితం మరకతానికి ప్రసాదించవద్దు భగవాన్! శరీరమంతా చెమటపట్టి నట్లయింది వరలక్ష్మికి.

"రాండే వరం! వేళమించి పోతోంది! ఎంత సంకరపెళ్ళి అయినా, ముహూర్తం, ముహూర్తమే మరి!" గబగబా వెళ్ళింది మీనాక్షమ్మ.

వరలక్ష్మి గుండె దడదడ లాడిపోతోంది! పీటల మీద పిచ్చినవ్వు నవ్వుతూ కూర్చుని ఉన్నాడు, పిచ్చి సత్యం. చుట్టూరా వచ్చిన కొద్దిపాటి బంధువులూ, తెలిసినవారూ కూర్చుని నవ్వుకుంటున్నారు ముసిముసిగా.

పీటల మీద కూర్చోబోతూ, తనక్కాబోయే భర్త కేసి చూచిన మరకతం, కొయ్యబారినట్లు నిల్చుండి పోయింది. వరలక్ష్మి చేతిని పట్టుకుని వున్న ఆమె చిన్ని చెయ్యి పిడికిలి బిగిసి.... మంచు గడ్డలా మారినట్ట యింది! ఆమె హృదయం మీద ఆ క్షణాన ఎన్నివేల చలిపిడుగులు పడ్డాయో, ఒక్క వరలక్ష్మికే అర్థ మయింది.

మరకతం వరలక్ష్మివేపు చూసింది. ఇద్దరి కళ్లూ క్షణకాలం కలుసుకు న్నాయి. మరకతం నీళ్ళు నిండిన కళ్లలో... కోటి ప్రశ్నలు సుడులు తిరుగుతూ కనిపించాయి వరలక్ష్మికి. "నా జీవితం విలువ ఎనిమిది వందల రూపాయలా అక్కా! నేను చేసిన ఏ పాపానికి ఈ శిక్ష విధింపబడు తోంది? నా చుట్టూరా ఈ వింత చూస్తున్న వీరంతా మనుషులా? మనుష్యుల ఆకారంలో ఉన్న దెయ్యాలా? దారిద్ర్యంలో జన్మించటం

చిలకతొవిటిసాంయుడు



ఒక్కటే నేను చేసిన పాపమైతే, దానికి విధి ఇంతటి దారుణమైన శిక్ష విధించాలా ?"

"ధైర్యం తెచ్చుకో! పీట మీదకూర్చో" పూడుకు పోతున్న కంఠాన్ని పెగల్చుకుంటూ గొణిగింది వరలక్ష్మి. బలి పశువులా కూర్చుంది మరకతం. ఆమె వెనుకగా ఆమె పమిటి కొంగు సాపు చేస్తూ కూర్చుంది వరలక్ష్మి. తనూ సరిగ్గా ఇలాగే కూర్చుంది ఆనాడు! మరకతం వెక్కిళ్ళు వినిపించకుండా ఏడుస్తోంది! ఆమె పక్కలు అదురుతున్నాయి. వరలక్ష్మి శోషవస్తున్న దానిలా మోకాళ్ల మధ్య తలపెట్టుక, కళ్లు మూసుక కూర్చుంది. నాదస్వరం రికార్డు మొదలైంది గ్రామ్‌ఫోనులో.

"ఈ రాత్రికే....ఆ కాస్త....జరిపించేస్తారుట...." వెనుక గుస గుసగా మాటలు....

ఈ రాత్రి మరకతానికి మొదటి రాత్రి.... ఇక మొదలయ్యేవన్నీ కాళ రాత్రులేనేమో.... వరలక్ష్మిని ఏదో మగత క్రమ్మినట్లయింది. ఆమె మనస్సు గతంలోకి, వేగంగా దొర్లుకుపోయింది.

* * * *

పన్నెండేళ్ళ క్రితం ఇలాగే పెళ్ళి జరిగింది వళ్ళికి! అప్పట్లో ఆమె ధర ఐదువందలే! తండ్రి త్రాగుబోతు! ఆ తాగుడు విపరీతం కావటంతో, అతగాడు చేస్తున్న హోటల్ సర్వర్ పని కూడా పోయింది. తల్లి హోటల్‌లో పప్పురుబ్బి మంచినీళ్లుపోసి, వళ్ళిని సాయంగా వుంచుక, ఐదుగురు పిల్లలతో సంసారాన్ని లాక్కువచ్చేది.

వళ్ళి వోణీలు వేసేసరికి, తండ్రి శాశ్వత రోగిగా మారాడు. వయసుకు మించి పెరిగి, అందంగా, ఆకర్షణీయంగావున్న వళ్ళి కలవారి ఇళ్ళల్లో, హోటళ్ళలో మంచినీళ్లు పోయటం, సమస్యగా తయారైంది.

హోటల్ ప్రొప్రైటర్ కొడుకు షణ్ముగం ఓ రోజు ఓణీపట్టుకు లాగాడు. చంకనున్న బిందెలో నీళ్లు అతగాడి నెత్తిన దిమ్మరించింది కోపంతో! ప్లీడరు వేలుపిళ్లె, వయసు ముదిరినా, వంకర చూపు తగ్గని వెధవ! ఏటి దగ్గరికి నీటికి వెళ్లటానికి భయం. పక్కింటి శఠగోపం, ఎదురింటి నీలకంఠం, వళ్ళి వయసు కూతుళ్లు ఇంట్లో వున్నా అస్తమానూ వళ్ళిని కాల్చేసేలా చూడటం సాగించారు....

వళ్ళి తల్లి ఆండాళ్లుకు మతిపోతోంది పరిస్థితి గమనించినకొద్ది.... ఆ సమయంలోనే వళ్ళి మనసులో ఓ సుందరరూపం హత్తుకు పోయింది! బట్టల వ్యాపారంచేస్తున్న పరమశివన్ కొడుకు నటరాజన్. పరమశివన్ ఇంట్లోకూడా మంచినీళ్లుపోసేది వళ్ళి! నటరాజన్ మర్యాదగాచూసేవాడు.... ఇంటిల్లిపాదీ గౌరవంగా మెలిగేవారు....షణ్ముగం నెత్తిన నీళ్లు దిమ్మరించిన రోజున, ఆ కోపంలో, సగం సగం తడిసిన బట్టలతోనే, త్రోవలోవున్న పరమశివన్ ఇంట్లోకి వచ్చింది వళ్ళి! రొప్పుతూ సంగతేమిటో చెప్పింది! పరమశివన్ అతగాడి భార్యా విరగబడి నవ్వారు. "పోన్లే! మంచిపనే చేశావు. వాళ్ల నీచేత మంచినీళ్లు మాన్పిస్తే, మరేం మునిగిపోదు! మా బట్టల కొట్లో ఎలాగూ కావాలి నీళ్లు.... అదనంగా రెండు బిందెలు మే మే పోయించుకుంటాం!" అని చెప్పారు.

"నీ ధైర్యాన్ని, ఆత్మాభిమానాన్ని మెచ్చుకుంటున్నాను వళ్ళి!" అన్నాడు నటరాజన్. ఆ క్షణంనుంచీ నటరాజన్‌మీద ప్రత్యేకాభిమానం మొలకెత్తింది. హద్దులు మీరని అతగాడి ప్రవర్తన, ఎంతో ముద్దుగా వుండేది. "నటరాజన్ నావాడైతే" అన్న భావన పెరిగి పెద్దది కావటం మొదలెట్టింది.

తెలుగు దేశంలో కొందరు రెండోపెళ్ళి, మూడోపెళ్ళి ముసలివారికీ, చాదస్తులకూ, విచ్చలవిడి [illegible]కాలకూ ఎవరూ పిల్లనివ్వకపోతే "పాలఘాటు

నుంచో, చిదంబరంనుంచో వెతుక్కు వస్తాం. అక్కడ కొందరు ఆడపిల్లలను అమ్ముకొంటూంటారు. డబ్బు పారేస్తే సరి!" అనే మధ్యవర్తులూ పెరిగిపోయారు. ఆ నింద ఋజువుచేస్తూ తమ పిల్లలని అమ్మే కొందరు ఇక్కడా పెరిగిపోయారు.

"పక్కింటి తాయారు ఇద్దరు కూతుళ్ళను తెలుగు దేశం పంపి, వెయ్యి రూపాయలు సంపాదించింది! ఆ కూతుళ్ళయినా! నిక్షేపంలాటి, మూడో పెళ్ళి మొగుళ్ళతో....లంకంత ఇళ్లలో, మహారాణుల్లా బ్రతుకుతూ, తల్లికి నెలనెలా పాతికో పరకో పంపుతున్నారు కూడాను.

ఇలాంటి వార్తలూ ఎక్కువై పోయాయి.

సరిగ్గా నటరాజన్ ఒక స్థిరనిర్ణయానికి వచ్చిన రోజే, తెలుగుగడ్డ నుంచి, ఓమధ్యవర్తి మహాశయుడు పిల్లబేరానికి వచ్చాడు ఆండాళ్లు దగ్గరికి.

తానిప్పట్లో మంచి సంబంధం చూచి, పిల్లకు పెళ్ళి చేయలేనని ఆమెకు తెలుసు. అందుకొంత కారణం పిల్లతండ్రి, అతగాడి చరిత్రేనని కూడా ఆమెకు తెలుసు. వళ్ళి అందచందాలు, వాటివల్ల వస్తున్న అనర్థాలూ ఆమెకు తెలుసు. గుండెలమీద కుంపటిలా వున్న ఆ పిల్లబరువు తను దించుకోవటమే మంచిదని తోచిందామెకు.

నటరాజన్ తల్లినీ, తండ్రినీ శతవిధాల ఒప్పించాలని చూశాడు.... కాని ఇద్దరి కిద్దరూ ఒప్పుకోలేదు.

"వళ్ళి పేదపిల్ల, మంచి పిల్ల ....చేతనైన సాయం చేద్దాం! అంతే కాని ఇంటి కోడలిగా మాత్రం అంగీకరించం!" అనేశారిద్దరూ.

"అమ్మనూ, నాన్ననూ, వ్యాపారాన్నీ వదిలేసి వస్తాను. నాతో వచ్చేయ్ వళ్ళి! ఎక్కడో ఓ చోట, ఇద్దరం హాయిగా బ్రతుకుదాం!" అన్నాడు నటరాజన్.

ఆ సరికే వళ్లి తండ్రి అడ్వాన్సుగా మూడు వందలు తీసుకున్నాడు.

వళ్లి ఆ రాత్రంతా ఆలోచించింది. పరమశివన్ కుటుంబం తనకు మేలుచేసింది ; ఆ కృతజ్ఞత అయినా లేకుండా, నటరాజన్‌తో తను వెళ్ళి.... కృతఘ్నురాలు కాలేదు ! ఉజ్వల భవిష్యత్తు వున్న నటరాజన్, తనకోసం సర్వం నాశనం చేసుకోవటం....ఆమె మనసు సుతరామూ ఒప్పుకోలేదు.

అయితే....ఈ సమస్య లన్నిటికీ మూలం ఎక్కడుంది ? దుర్భర దారిద్ర్యంలోనా ?

వళ్లి ఆలోచనలు సాగుతూండగానే వారం రోజులు గడిచి పోయాయి. మధ్యవర్తి వచ్చాడు.... వెంట ఎవరూ రావద్దన్నాడు....వధ్య పశువులా రైల్లో కూర్చొంది వళ్లి ....

ఆమె కలవారింటి కోడలు కావాలని కోరుకోలేదేనాడూ ; గంతకు తగిన బొంతలా, తమ అంతస్తుకు తగినవాడే, తనను నటరాజన్‌లా గౌరవంగా, అపురూపంగా, అనురాగంతో చూచుకునే వ్యక్తి అయితే చాలనుకొంది. అతగాడు తనలానే నీళ్ళు మోసినా ఫర్వాలేదు. హోటల్లో సర్వరుగా వున్నా ఫర్వాలేదు. తను పుట్టి పెరిగిన వాతారవణంనుంచి గుర్తు తెలియని చోటుకు గిరవాటు వేయబడుతుందని మాత్రం, కలలో కూడా వూహించుకోలేదు. ఆమె ఊహ కంద నంతటి దూరం వచ్చింది ట్రెయిన్.

* * *

భాష కొత్త, ప్రదేశం క్రొత్త.

"నీ పేరేమిటి ?" అదే ప్రశ్న....

చాలా మార్లు చాలా మంది అడిగాక అర్థమయింది.

"వళ్లి !"

729



"ఛీ....ఛీ....వరలక్ష్మి అని చెప్పు; వళ్లి బాగాలేదు." చేతులు తిప్పి సైగలతో చెప్పింది ఓ ముత్తైదువ. ఒకటి రెండు నెలలుగా మద్రాసులో వుంటూన్న ఒకావిడ....వచ్చీరాని తమిళంలో కొన్ని ముక్కలు చెప్పింది.

పెళ్లి అయిపోయింది....

రాత్రి....అది మొదటి రాత్రి....

ఇద్దరు తోటి కోడళ్లూ, ఏవేవో మాట్లాడుకుంటూ నవ్వుకుంటూండగా, ఆ మాటల కర్థం తనకు తెలియలేదు. కానీ భావం అర్థమయింది...."ఈ పిచ్చివాడి ప్రణయం ఎలా వుంటుందో? మన భాషరాని ఆ పిల్ల ఎలా మాట్లాడుతుందో?" నన్న వ్యంగ్యం, హేళన! అంతే!

ఇద్దరు బావగార్లూ అలాగే నవ్వుకుంటున్నారు. అత్తగారు హడావుడిగా తిరుగుతోంది. కొరగాని కొడుక్కు, అందునా చాదస్తపు కొడుక్కు, పెళ్ళి చేయగలిగానన్న గర్వంతో ఠీవిగా తిరుగుతోంది.

మామగారు మాత్రం పాదాభివందనం చేసిన కొడుకునీ కోడల్నీ ఆశీర్వదించారు. కోడలివేపు పరీక్షగా చూశారు. ఆయన కళ్ళల్లో జాలి, బాధ గూడు కట్టుకుని వున్నట్లనిపించింది వళ్లికి.

భయంతో గదిలో అడుగెట్టిన వళ్లి .... ఊహుఁ వరలక్ష్మి....పసిపాపలాటి భర్తని చూచి జాలిపడింది! అమాయకత్వంతో నిండిన అతగాడి అనాకారితనాన్ని సహించింది! పెళ్ళికీ, పెళ్ళానికీ అర్థంకూడా తెలియని అతగాడి పసిపాప మనస్తత్వానికి చేయెత్తి మొక్కింది. గదిలో చాప పరుచుని నిశ్చింతగా పడుకుంది. పసిబిడ్డలాటి తనభర్త రాఘవను సాకటంలో, తన జీవితం గడిచిపోతే అంతే చాలనుకుంది.

* * *

రెండు నెలలు తిరిగే సరికి, వరలక్ష్మికి ఆకుటుంబంలోని సభ్యులూ వారి మనస్తత్వాలు అద్దం చూచినట్లు అర్థమయిపోయాయి. వరలక్ష్మి అత్త గారు లక్షమ్మ పరమ భాగవతోత్తము రాలిలా కనిపిస్తుంది. తెల్లవారు ఝూమున లేచి, చన్నీళ్ళతో స్నానంచేసి, పూజలూ, పునస్కారాలుచేస్తూ మడిగట్టుక, కోడళ్ళకు పనులు పురమాయిస్తూ వంట చేస్తుంది. పదిగంటల కల్లా, పెద్దబావగారు సీతారామయ్య, రెండవ బావగారు నాగేశ్వరం, భోజనాలు చేసి ఒకరు తాలూకా ఆఫీసుకూ, మరొకరు కలక్టరాఫీసుకూ వెళ్ళిపోతారు. తల్లికి మంచినీళ్ళు కావడితో తెచ్చిపోస్తూ, తండ్రికి మడిబట్టలారవేస్తూ అక్కడక్కడా తను ఏరుకవచ్చుకున్న సినిమా కాగితాలు ఇంటి గోడలనిండా అంటిస్తూ, తనలో తనునవ్వుకుంటూ, గొణుక్కుంటూ కూర్చుని వుంటాడు రాఘవ. మామగారు ప్లీడరు గుమాస్తా. ఉదయాన్నే వెళ్ళి పనిచూచుకవచ్చి, పదిగంటల కల్లా పూజ ముగించి, పెద్ద కొడుకు లిద్దరూ అలా వెళ్ళగానే భోంచేసి వెళతారు. రాఘవను పిలిస్తే ఒక్కోసారి భోజనానికి వస్తాడు, ఒక్కోసారి రానని మొండికేస్తాడు. "వాడిష్ట మొచ్చినప్పుడు తింటాడులే తిక్కవెధవ !" అంటూ తల్లి కాస్సేపు తిట్టి, కోడళ్ళు ముగ్గురికీ వడ్డించి, తనూ తింటుంది. ఆ తర్వాత ఆ వీధిలోని ఆడవాళ్ళు, ముఖ్యంగా పనిపాట్లులేని ముత్తైదువలూ, విధవలూ, లక్షమ్మ చుట్టూరా కూర్చుంటారు. వ్యాసపీఠం ముందు కూర్చుని, భారతమో, భాగవతమో చదివి వినిపిస్తూ, ఆ గ్రంథాలలోని అర్థం ఎలా వున్నా, తన కిష్టమైన అర్థాల్ని వివరిస్తుంటుంది లక్షమ్మ.

ఇక సాయంత్రం ఆవిడ పనులేమీ ముట్టుకోదు. కోడళ్లు చూచుకో వలసిందే। వరలక్ష్మి వచ్చాక వారం పదిరోజులు మాత్రం పెద్ద కోడళ్లు అనసూయ, సావిత్రి చేసేవారు. ఆ తర్వాత "వరం! అడుగో ఆయనగారు ఆఫీసునుంచొచ్చేసరికి ఆ వంటపనిలో వుంటే ఎగిరిపడతారు. ఈ మల్లె చెండు కట్టి పెట్టుకవస్తాను....ఆ వంటపని చూద్దూ !" అంటూ ఇద్దరి

కిద్దరూ తప్పుకోవటం సాగించారు. "నువ్వొచ్చాక కూడా వాడు మంచినీళ్లు కావిడి తేవటం బాగాలేదే వరం. నీకెలాగూ మీ పుట్టినింట్లో అలవాటేగా, నీళ్ళు తేవటం! ఈ రోజునుంచి ఆ పని నువ్వు చూచుకో!" అంది అత్తగారు.

మూడు నెలలు తిరిగే సరికి, ఆ ఇంట్లో చాకిరీ అంతా వరలక్ష్మి పాలబడింది.

వరలక్ష్మి ఆడబడుచులుకూడా చిత్రమైనవారే! ముగ్గురికి ముగ్గురూ, వంతులవారీగా పుట్టినింటికి పదిరోజుల కోమారు వస్తారు. ముగ్గురికీ సుస్తీయే. అదేంజబ్బో ఎవరికీ తెలియదు. పుట్టి నింట్లోవున్న నెలరోజులూ హాయిగా తింటారు, తిరుగుతారు. తీరా వాళ్ళ భర్తలు వచ్చి పిల్చుకు వెళదామనుకునే రోజుకు మంచమెక్కేస్తారు! ఒకావిడకు డాక్టరు చెప్పాడుట, భర్తకు దూరంగా వుండాలని! రెండో ఆవిడకు అత్తవారింటినీళ్ళు పడవట! మూడో ఆవిడ బొత్తుగా సుకుమారి. పెళ్లై సంవత్సరమే కాబట్టి, ఇంకా అత్తిల్లు కొత్తగానే వుంటోందట!

వరలక్ష్మి కిపేం పట్టలేదు. రాఘవకు వేళకు భోజనం, సాన్నం వగైరా చూచుకోవటం, ఇంటెడు చాకిరీ చెయ్యటం, కాస్త తీరిక దొరికితే, తెలుగు మాటలూ, అక్షరాలూ నేర్చుకోవటం. ఈ జీవితం ఏమంత బాధాకరంగా తోచలేదు వరలక్ష్మికి. కానీ చిన్నబావగారు నాగేశ్వరం ప్రవర్తన రోజురోజుకూ శ్రుతిమించుతూంటే మాత్రం బాధనిపించింది. వెకిలి చూపులు, మాటలూ దాటి చటుక్కున చెయ్యి పట్టుకొన్నాడు ఓ రోజు ... విదిల్చి పారేసింది.

"అట్టే బెట్టుచెయ్యకు వరం! ఎక్కడికీ తప్పించుకు పోలేవు." అన్నాడు కోపంగా.

వరలక్ష్మి నిర్ఘాంతపోయింది. ఈ సంగతి ఎవరితో చెప్పాలి?

సాయంత్రం పాలు పోయ్యటానికి వచ్చిన నాంచారమ్మ, వరం డాలో నిల్చుని గొప్పగా చెబుతోంది అందరితో. తన మరిది, తన నేదో, తులిపి మాట అన్నాడట. తన భర్త దేశం పోయివున్నాడట. అంతే, తను అలిగి పుట్టింటికి వెళ్ళిపోయిందట! తన అన్నదమ్ములు వచ్చి అత్తగారింటి మీద విరుచుకు పడ్డారట! తన మరిదికి నాలుగు తగిలించారట. తన అత్త గారు, మామగారు, బావగార్లు, అంతా తన దగ్గరకు వచ్చి జరిగిందానికి క్షమాపణ చెప్పుకుని, మరీ పిలుచుకువచ్చారట! వింటూన్న వరలక్ష్మికి, తన పరిస్థితేమిటో బోధపడింది. ఆదుకునే పుట్టింటివారు తనకులేరు ... వున్నా లేనట్లే. భర్త అమాయకుడు. పోనీ అత్తగారికి చెప్పుకుంటే! పెద్దావిడ. అన్నీ తెలిసిన జ్ఞాని. కొడుకును మందలిస్తుంది.

మర్నాడు మధ్యాహ్నం అత్తగారికి వ్యాసపీఠం అమరుస్తూ, మెల్లిగా చెప్పింది వరలక్ష్మి.

"ఓస్! ఇదా రహస్యం! ఇంకా ఏమిటో ననుకున్నాను. రాఘవే ననుకుంటే, నువ్వొ తిక్కదానివే దొరికావు నాకు. ఇలాటివి పైకి చెప్పు కోవచ్చా? రాఘవ బిడ్డంటూ లేకపోతే, రేపు నీయిల్లు నిలిచేదెలా? పో పో.... నీ పని నువ్వుచూచుకో........నన్ను కదిలించక. ఈ రోజు భాగ వతం పూర్తి చెయ్యాలి."

మొదటిసారిగా వరలక్ష్మికి, తను ఉన్న ఇల్లు కప్పుకూలి నెత్తినే విరుచుకపడ్డట్లనిపించింది.

"నే చెప్పలే వరం? గోటితోపోయే దానికి గొడ్డలి వెతుకుతావు!" అన్నాడు నాగేశ్వరం నవ్వుతూ. ఆ క్షణంలో తెలిసిపోయింది వరలక్ష్మికి తన చుట్టూరావున్నది మనుషుల రూపాలలో వున్న క్రూర మృగాలని! అవన్నీ తననూ, తన జీవితాన్నీ పంచుకు, నంజుకు తినాలని కోరుతున్నా యనీ! వరలక్ష్మి వెన్నలాటి మనసు—మట్టిలా మారిపోయింది!

* * *

ఏడేళ్ళు గిర్రున తిరిగే సరికి వరలక్ష్మి ముగ్గురు మగపిల్లల తల్లి అయింది. పెద్ద బావగారితో, చిన్న బావగారితో అరమరలు లేకుండా, చుట్టూరా ఎందరున్నా సరసంగా సంభాషిస్తోంది. ఎటొచ్చీ వాళ్ళిద్దరే, వరలక్ష్మినీ ఆమె పిల్లలనీ, వారి బాధ్యతలనీ, ఎలా వదిలించుకోవాలన్న ఆలోచనలలో పడవలసి వచ్చింది.

మామగారు చనిపోయారు. పెద్ద తోడికోడళ్ళిద్దరి మధ్యా పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. బావగార్లు పాపం, రాత్రి వేళల్లో ఇంటిపట్టున వుండటంలేదు, వాళ్ళిలా మారటానికి కారణం వరలక్ష్మేనని బాహాటంగా ప్రచారం ప్రారంభించారు. వరలక్ష్మి మొదట్లో బాధపడేది. తర్వాత నవ్వుకునేది! "అమాయకుడైన తమ్ముణ్ణీ, తోబుట్టువులాటి మరదల్నీ నాశనం చేసినవాళ్ళు-మనుషులనీ వారిలో 'నీతి' వుందనీ, అదేదో నావల్ల చెడిందనీ మీరెందుకనుకుంటున్నారక్కయ్యా" అనేసింది ఓ రోజు.

బావగార్లిద్దరూ ట్రాన్స్ఫర్లు చేయించుక వెళ్ళిపోయారు. అత్తగారికి కీళ్ళవాతం వచ్చేసింది. మంచంలోనే వుంటోంది.

"వరం, నువ్వు దేవతవే. రెక్కలొచ్చిన పక్షులన్నీ ఎగిరిపోయాయి. శక్తి ఉడిగిన నన్నూ, ఆ పిచ్చివాణ్ణీ నువ్వే ఓ దరికి చేర్చాలి." అంటూ వాపోతుంది. అలా ఆవిడ చెబుతుంటే మట్టిలా మారిన మనసు, రాయిలా గట్టిపడిపోయింది. పొగడ్తలకూ, తెగడ్తలకూ చలించని స్థితికి వచ్చింది.

ఇప్పుడు వరలక్ష్మిని పీడిస్తున్న సమస్య ఒక్కటే. సంపాదనలేని భర్త. ఎదిగి వస్తున్న ముగ్గురు పిల్లలు. తన వాటాకుగాను వచ్చిన రెండు గదులూ, పట్టుమని ఇరవై రూపాయల బాడుగైనారావు! భవిష్యత్తు ఎలా? ఇప్పటికే ఇంట్లోవారూ, బయటివారూ కూడా తనని రాళ్ళరువ్వి తరుముతున్నారు. ఈ ముసలావిడ కూడా చచ్చాక, ఇక తనకు రక్షణ ఎక్కడ?

ఆశ్రయం ఎక్కడ? వరలక్ష్మి అలా గుండెలవిసేలా లోలోపల కుమిలి పోతున్న సమయంలోనే, పిలవని పేరంటంలా వచ్చాడు సుందరయ్య. వయసు వుడిగినా వాంఛలు చావని ముసలి పీనుగ. కట్టుకుపోయేంత ఆస్తితోపాటు, కట్టుపాటుఎరుగని జీవితం గడుపుతున్న పెద్దమనిషి. వరుసగా ఇద్దరు భార్యల్ని స్వర్గానికి పంపి, మూడో భార్యకోసం అన్వేషిస్తున్న — వరుడు. లక్షమ్మకు స్వయాన పిన్నికొడుకు.

"ఈ అమ్మాయేకాదూ నీ చిన్నకోడలు? అక్కా! మాంచి హుషారైన పిల్లని విన్నాను. దేశం ఏదైతేనేం? మంచీ మర్యాదావుండాలిగాని.... అన్నట్టు పేరేమిటన్నావ్?" అన్నాడు సుందరయ్య ఉపోద్ఘాతంగా. ఆయన్ని చూస్తుంటే తన చిన్నప్పుడు చనిపోయిన తాతయ్య గుర్తుకు వచ్చాడు వరలక్ష్మికి.

"అసలు పేరేదోలే....మేం వరలక్ష్మి అని మార్చుకున్నాం" అంది లక్షమ్మ తమ్ముడి ఊహాలు చదవటానికి ప్రయత్నిస్తూ.

"బంగారంవంటి పేరు....అసలు మీరిక్కడెందుకక్కా! నాతోవచ్చెయ్యండి. లంకంత యిల్లుంది. కట్టుకపోయేంత ఆస్తుంది. ఇంట్లో దీపం పెట్టే మనిషిలేక ఏడుస్తున్నాను. కాళ్ళూ చేతులూ వుండగా, నమ్మి ఎవరికీ అప్పగించటానికి మనసు రావటంలేదు. పోనీ! పరాయివాళ్ళెవరో ఎందుకు తినాలి అంత ఆస్తీ? పెళ్ళాడుదామంటే, ఈ వయసులో పెళ్ళెందుకనిపిస్తోంది. సీతారాముడూ, నాగేశ్వరం వాళ్ళ పెళ్ళాలమీద నాకు నమ్మకం లేదు. ఉత్త స్వార్థపరులు. ఇక మిగిలింది నువ్వూ, నీ చిన్నకోడలు — ఏదీ తెలీని రాఘవదేముందిలే! మీరు 'ఊ' అంటే మిమ్మల్ని నాదగ్గరే వుంచుకుంటాను. ఎంతైనా రక్తస్పర్శ నీకుంటుంది....వరలక్ష్మి బుద్ధిమంతురాలు... నా తర్వాత, రాఘవకూ, వాడి పిల్లలకే అవుతుంది ఆస్తి.... ఏమంటావు? అన్నాడు సుందరయ్య.

"అంతకంటే మాక్కావలసిందే ముందిరా తమ్ముడూ! నా ఘటం వెళ్ళిపోయాక వీళ్ళకిక నువ్వే దిక్కు కావాలి!" అంది లక్షమ్మ. వరలక్ష్మికి పెన్నిధి దొరికినట్లనిపించింది. లంకంత ఇల్లూ, సుందరయ్య చని పోయిన భార్యల తాలూకు నగలూ, పొలాలూ... ఇక తన భవిష్యత్తుకో రక్షణా, పిల్లల జీవితాలకు పూలబాట ఏర్పడ్డాయని హాయిగా నిట్టూర్చింది, పిల్లలకు పెద్దపెద్ద చదువులు....ఆమె కళ్ళముందు అందమైన హరివిల్లు విరిపింది.

కానీ అది మాయంకావటానికి ఎన్నో రోజులు పట్టలేదు.

వయసుకు తాతయ్య, వరుసకు తండ్రిలాటి సుందరయ్య "పిల్లా! మరి ఇంత ఆస్తీ, ఇన్నినగలూ - వూరికే, తేరగా వస్తాయనుకున్నావా? బాగా ఆలోచించుకో! నీ పిల్లలు మహారాజుల్లా పెరగాలో! బికారి వెధవల్లా బిచ్చమెత్తుకోవాలో! ఎలాగూ నీకు మంచి పేరేమీలేదు! డబ్బయినా వుంటే అది మాపుకోవచ్చు! అదీ లేకుంటే మీఅత్త చచ్చాక కుక్కలు చింపిన విస్తరౌతుంది నీ బ్రతుకు....మరి నీయిష్టం!" అన్నాడు చివరగా!

వరలక్ష్మి మనసు రాయిలా మారిపోయింది....కఠిన శిలగా మిగిలి పోయింది.

ఇదంతా జరిగి ఐదారేళ్ళు అయింది. ఇప్పుడు వరలక్ష్మిని, పిచ్చి రాఘవ భార్యగా జనం మర్చిపోయారు. ముసలి సుందరయ్య ఉంపుడు కత్తెగా మాత్రమే గుర్తించుతున్నారు. అయితేనేం? ఆమె వంటిమీద నగలు, ఆమెకు సుందరయ్య ద్వారా రాబోతున్న భూములు....రాజభవనం లాంటి ఇల్లు....రాజాల్లా పెరుగుతున్న ఆమె పిల్లలు.... ఆమె ఎదురుగా ఎవరూ నోరెత్తలేకుండా ఏదో మంత్రం వేస్తున్నాయి. పెళ్ళిళ్ళలో, పేరంటాళ్ళలో, ఆమెకొక ప్రత్యేకస్థానంవుంది. అవసరమైతే పదిరూపాయలు

అప్పు ఇవ్వగల మనిషిమరి. పూరికే నాలుగు రూపాయలు విదిలించగల స్తోమతుందామెకు. సుందరయ్య ప్రస్తుతం మంచంలో వున్నాడు. ఆయన విల్లుకూడా ఆమె పేరుతో వ్రాశాడని, అసూయపడు తున్నారు. బంధు వర్గమంతా ! ఆయన కాస్తా గుటుక్కుమంటే, ఆమె ఇక సర్వాధికారిణి అవుతుంది. తమకాపాటి తెలివి లేకపోయిందే అని వాపోయారు కొందరు గృహస్తులూ ! గృహిణులూ !

"నాకుతెలుసు వళ్ళీ ! నీమొహంలో మహారాణి కళవుందే! ఆనాడు నీకు ఐదు వందలే తీసుకున్నాను ! న్యాయప్రకారం. ఇంత అదృష్టజాతకురాలికి ఐదువేలు తీసుకున్నా తప్పులేదు....అందుకే, నీచెల్లెలికి ఎనిమిది వందలిస్తామనివస్తే, ఒద్దుపొమ్మన్నాను. ఏమో అదెంతటి అదృష్ట జాతకురాలో ? ఎవరు చూచొచ్చారు ! మీ అత్తగారు చచ్చిపోయిందనీ నిన్ను చేరదీసిన ముసలాడుకూడా చనిపోయేలా వున్నాడనీ, మీ దేశం మనిషొకాయన మాటవరసగా చెప్పాడు !

"అంత ఆస్తి నువ్వుఒక్కర్తెవూ సంబాళించుకోగలవా ? ఏమో ! ఆడపిల్లవు. ఎవరేనా మోసం చేస్తారేమోనిన్నని మాభయం. మీ అమ్మా, నేనూ, నీతమ్ముళ్ళూ, చెల్లాయీ, నీకు తోడుగా వుంటాం. చెల్లాయికి మంచి ధరచూచి నువ్వే పెళ్ళి చేద్దుగానీ ...మాకూ నిన్నుచూడాలని మహా ఇదిగావుంది.

"నువ్వు చార్జీలకు డబ్బుపంపితే వచ్చేస్తాము....

నీ తండ్రి
స్వామినాధన్

ఆ ఉత్తరం చూచిన వరలక్ష్మికి విరగబడి నవ్వాలనిపించలేదు. పిచ్చిగా ఏడవాలనిపించలేదు. ఆమెగుండెల్లో ఏ మారుమూలనో మినుకు మినుకుమంటూ వున్న మమత మానవత....టప్పున ఆరిపోయాయి.

ఆమె ఇప్పుడు పైకి మాత్రమే వరలక్ష్మి. ఆమె లోపలిరూపం పేరు. మనుషులంటే అసహ్యం. తనచుట్టూరా వున్నవారంతా మనుషులు కారనీ, తాను నాగరికత కప్పుకున్న ఓ అడవిలో, క్రూరమృగాల మధ్య వాటిలో ఒకరుగా మారిపోయి జీవిస్తోందనీ నమ్మకం ఏర్పడింది.

*  *  *

"రాయిలా కూర్చుండి పోయావేమిటి వరం? కొంపదీసి నెల తప్పిందా ఏమిటి? శోషకొట్టినట్లు వాడిపోయింది మొహం?" చనువుగా మందలిస్తున్న మీనాక్షమ్మ కంఠస్వరం చెవి దగ్గరగా వినిపించింది.... త్రుళ్ళిపడింది వరలక్ష్మి. కళ్ళుతెరచి చుట్టూరాచూచింది. పెళ్లి పూర్త యింది. ఒక్కగంటలో కొన్ని సంవత్సరాల గతాన్ని గుర్తుకు తెచ్చుకుంది తను. తనిప్పుడు డబ్బుగల బంగారు పిచ్చుక. ఛీ! ఛీ! మందకొండి తనం పనికిరాదు. వరలక్ష్మి లేచి నిల్చుంది.

"ఏమిటో! చిన్నకునుకు పట్టినట్లయ్యింది!" అంటూనే అనుస రించింది.

ఆ రాత్రి మరకతాన్ని గదివరకూ సాగనంపుతూ ... ఆమెకు ధైర్యం చెప్పింది వరలక్ష్మి. ఆమె మనసు మాత్రం సన్నగా ప్రకం పించింది.

"మరకతం! మనుషులకూ, మట్టికి చాలా సంబంధంవుంది! మన మంతా మట్టిలో పుట్టిపెరిగిన మనుషులం. నా మటుకు నేను చూడు, ఎలా తయారయ్యానో! శిలగామారి పోయాను!

నువ్వు మరకతానివి! మరకతం గానే మిగిలిపోవాలనీ, నీజీవితం మణిలానే వెలుగులు విరజిమ్మాలనీ మనసారా వాంఛిస్తున్నాను. ఇకనువ్వు

మట్టిలా మారుతావో, గట్టిపడి, శిలగా మారిపోతావో....కాలం నిర్ణయించాల్సిందే ...!"

ఏభావాలూ లేని నిర్లిప్తతతో వెనుదిరిగి, తనకోసం వచ్చినకారులో కూర్చుంది వరలక్ష్మి.

.... .... ....

("తరుణ" ఆగష్టు 71)